ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phones: Editorial — 74003
Office — 72244

LARGEST CIRCULATED TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం ** Regd. A-30

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111269

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఏజంటు ద్వారా రు.	పోస్టు ద్వారా రు.	విమానం ద్వారా రు.
సంవత్సరానికి	30 60	30-00	38.00
అర్ధ సంవత్సరానికి	15.30	16-00	20.00
మూడు నెలలకు	7.65	8.50	10-50
ఒక నెలకు	2-55	—	—

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

కాలమంతటికీ ఒక అంగుళం వెడల్పు కాలం	అం: 15	[illegible]
కంట్రాక్టు 100 అం: 12 నెలలకు	"	3.00
కంపెనీ పెండర్లు, కోరు నోటీసులు	"	6.00
కంపెనీ అర్థవార్షిక వ్యాపారాలు	"	4 00

పత్రికాలయం
అడ్వర్టైజింగ్ మేనేజర్
ఆంధ్రభూమి
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

సంపుటి 6 : సంచిక 2 ★ సికిందరాబాద్ 1-10-1965 శుక్రవారం ★ 6 పేజీలు: 7 పైసలు

మంత్రుల అధికారాలు కార్యదర్శులకు, శాఖాధిపతులకు దత్తం

రక్షణ కృషికి ఇతోధిక సమయం వినియోగించడానికి వీలుగా చర్య

భద్రతామండలి పత్రంగా ఇండియా లేఖ ప్రచురణ

ఐక్యరాజ్యసమితి సెప్టెంబర్ 30 (పి. టి. ఐ)

పోరాట విరమణను పాకిస్తాన్ ఉల్లంఘిస్తున్న విషయాన్ని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ దృష్టికి తెమ్మని సమితిలోని మనశాశ్వత ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి నిన్న సాయంత్రం ఒక లేఖ పంపారు.

భద్రతామండలి పత్రంగా సభ్యులకు నేటి ఉదయం ఈ లేఖను అందజేసారు పోరాట విరమణను పాకిస్తాన్ పదేపదే ఉల్లంఘించినట్టు ఆ లేఖలో పేర్కొన్నారు.

ఇండియాపై ఫిర్యాదు చేస్తూ పాకిస్తాన్ ప్రధానిని రెండు లేఖలను కూడా నేడు విడుదల చేసారు.

రాజస్థాన్‌లోని సంద్రా, దాండ్ రంగాలలో సంఘటనలు జరిగినట్టు ఈ లేఖలలో పాకిస్తాన్ ఆరోపించింది. 24 గంటలలోగా స్థావరాలను ఖాళీ చేయాలని ఇండియా ఆలీ మేటమ్ ఇచ్చినదని పాకిస్తాన్ ఒక లేఖలో ఫిర్యాదు చేసింది. పోరాట విరమణ అమలులోకి వచ్చిన అనంతరం జూనాగఢ్ ప్రాంతంలో కొంత భూభాగాన్ని పాకిస్తాన్ ఆక్రమించుకోవడంపై సమితి పరిశీలకులకూ ఉథాంట్ కూ ఇండియా ఫిర్యాదు చేసింది. ఆ ప్రాంతానికి సంబంధించి పాకిస్తాన్ ఈ అలీ మేటమ్ ప్రస్తావన తెచ్చి ఉండవచ్చు.

భారతదేశం గైకొంటున్న చర్యల వల్ల పోరాట విరమణకు భంగం కలిగి సంఘర్షణ విస్తరించ వచ్చని పాకిస్తాన్ శాశ్వతప్రతినిధి అహ్మద్ అలీ హెచ్చరించారు.

గ్రామ వలంటీర్ దళాల పునర్వ్యవస్థీకరణపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 30

రాష్ట్ర మంత్రి వర్గం నేడిక్కడ సమావేశమై ప్రభుత్వ శాఖల కార్యదర్శులు, శాఖాధిపతులకు పెక్కు అధికారాలను దత్తం చేయడానికి నిర్ణయించినది

పౌరరక్షణ కార్యక్రమాల పరిశీలన అనుసరించి పౌరరక్షణకు గాను మంత్రులు జిల్లాలలో నిర్విరామంగా పర్యటించడానికి వీలుగా ఈ నిర్ణయం గైకొనడం జరిగినది.

ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ అధికారాలు పెక్కింటిని మంత్రులకు దత్తంచేయగా వారు కార్యదర్శులకు, శాఖాధిపతులకు దత్తంచేశారు.

గ్రామ వలంటీర్ దళం

రాష్ట్రంలో గ్రామీణ వలంటీర్ దళాన్ని పునర్వ్యవస్థీకరించడానికి ఆర్థిక మంత్రి పంచాయతీరాజ్ మంత్రి హోమ్ మంత్రితో ఒక ఉపసంఘాన్ని కూడా మంత్రివర్గం నిర్ణయించినది.

పౌరరక్షణ గ్రామవలంటీర్ దళం ఏర్పాటు పట్ల గ్రామాలలో ఎంతో ఉత్సాహం కలిగి వచ్చినదని జాతీయ రక్షణనిధికి ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలు ఇస్తున్నారని జిల్లాలో పర్యటించి వచ్చిన మంత్రులు తెలిపారు.

మంత్రివర్గ సమావేశానంతరం విలేకరులతో మాట్లాడుతూ అధికార ప్రతినిధి 108 మంది డాక్టర్లు రక్షణ శ్రేణిలో పనిచేయడానికి సంసిద్ధతను ప్రకటించినట్టు తెలిపారు

ఒక రూపాయి రుసుము పుచ్చుకొని ప్రజలకు రెఫిల్ శిక్షణ ఇవ్వడానికి గాను రాష్ట్రంలో పెక్కు రైఫిల్ శిక్షణ కేంద్రాలు ప్రారంభించనున్నట్టు ఆయన చెప్పారు

రాష్ట్రంలో ధరలను నిలకడగా ఉంచడంలో వర్తకులనుండి సహకారంలేదని ధరలను నిలకడగా ఉంచడానికి ఆర్థికమంత్రి ఒకవిధాన చూచిస్తారని దానిని వర్తకులు స్వచ్ఛందంగా అనుసరిస్తారని ఆయన చెప్పారు.

చట్టబద్ధమైన రేషనింగును అమలు పరచడానికి ఇద్దరు కమీషనర్ ఐ ఎ ఎస్ అధికారులతోబాటు పలువురు సీనియర్ అధికారులను నియమిస్తారని ఆ ప్రతినిధి చెప్పారు.

రాష్ట్ర ఉద్యోగులకు కుటుంబ పెన్షన్ పథకం విస్తరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30 (యు.ఎన్.ఐ)

కేంద్ర కుటుంబ పెన్షన్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా విస్తరింపజేస్తారని తెలుస్తున్నది

ఉద్యోగి మరణించడం జరిగితే అతడి పిల్లలకు మైనారిటీ వెళ్ళేటంత వరకు భార్యకు కొంతపెన్షన్ ఇవ్వడానికి పథకాన్ని ఉద్దేశించారు.

ప్రభుత్వోద్యోగులు నిర్బంధంగా పొదుపు చేయడానికి చర్యలు

హైదరాబాద్ సెప్టెంబర్ 30 (ఎ. ఎస్. ఎస్)

ప్రభుత్వోద్యోగులు నిర్బంధంగా చిన్న మొత్తాలను పొదుపు చేసేటట్టు చర్యలు గైకొనాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నది.

నగరంలో కీలక పరిశ్రమల వద్ద ఎన్. సి. సి. కాపలా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 30

ఎన్ సి సి దళం సహకారంతో నగరంలో కీలకమైన పరిశ్రమలు ఫ్యాక్టరీల వద్ద రేయింబవళ్ళు కాపలా ఏర్పాటు చేస్తారని పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ కె కె నంబియార్ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు

ఎన్ సి సి కేడెట్లకు ట్రాఫిక్ కంట్రోలు శిక్షణ కూడా ఇస్తారని ఆయన చెప్పారు

ఈ కార్యక్రమాలలో పాల్గొనే ఎన్.సి.సి. కేడెట్ల చదువుకు ఏ విధమైన ఆటంకం కలగని విధంగా వారికి పని అప్పగిస్తారని ఏ కేడెట్‌కుకూడా వారంలో ఒకరోజు కంటె ఎక్కువ డ్యూటీ ఉండదని శ్రీ నంబియార్ చెప్పారు.

13 శత్రు విమానాలను కూల్చిన వీరుడు రాజు

న్యూఢిల్లీ సెప్టెంబర్ 30 (పిటిఐ)

అమృత్‌సర్ పట్టణంపై దాడికి వచ్చిన 13 పాకిస్తానీ విమానాలను సేకూలిన సబేదార్ రాజును పత్రికా సంపాదకుల బృందం ఘనంగా అభినందించినప్పుడు అమృత్‌సర్ హీరో ప్రదర్శించిన వినమ్రత వారిని ముగ్ధులను చేసినది లాహోర్ రంగంలోని దోగ్రాయ్‌లో ఈ సంపాదకులు సబేదార్ రాజును కలిశారు.

తాని ఘనకార్యం సాధించడానికి తమ బృందం అంతా కలిసికట్టుగా పని చేయడమే కారణమని ఆయన చెప్పారు

32 సంవత్సరాల వయస్కుడైన సబేదార్ రాజు వివాహితుడు ఆయనకు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఆయన తూర్పు గోదావరి జిల్లాలో మహాదేవపట్నం వాస్తవ్యుడు.

రాజస్థాన్‌లో పలుచోట్ల పాకిస్తానీ దుండగుల అక్రమ ప్రవేశం

పోరాట విరమణను ఉల్లంఘించి హత్యాకాండ సాగిస్తున్నారని సుఖాడియా ప్రకటన

జైపూర్ సెప్టెంబర్ 30 (పిటిఐ)

సెప్టెంబర్ 28వ తేదీన పోరాట విరమణ అమలులోకి వచ్చిన అనంతరం రాజస్థాన్ సరిహద్దులను పలుచోట్ల పాకిస్తాన్ అతిక్రమించిందని తద్వారా తీవ్రమైన పరిస్థితి కల్పించిందని రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్ లాల్ సుఖాడియా నేడు అసెంబ్లీలో ప్రకటించారు

మామూలు ప్రజలను హత్యచేయడం ఎత్తుకుపోవడం గ్రామాలను దోచుకోవడం వంటి నీచమైన చర్యలకు పాకిస్తాని దుండగులు పాల్పడుతున్నారని ఆయన అన్నారు.

రాజస్థాన్ సాయుధ సిబ్బందిలేని చోట్ల మండి పాకిస్తానీ రేంజర్, ఇతరుగార్డర్ దళాలవారు మన భూభాగంలో అక్రమంగా ప్రవేశించి కొన్ని ప్రాంతాలను అక్రమించుకొన్నారని ఆయన చెప్పారు మరణఘాతకులు మూడు అంగుళాల మోర్టారు కూడా పాకిస్తానీదళాల వారి వద్దనున్నాయి ఈ దళాలతో దుండగులతో పాటు పాకిస్తాని సైనికులు కూడా వచ్చినట్టు నిశ్చయంగా తెలిసింది కొన్ని చోట్ల ఈ దుండగులను మట్టుపెట్టడం జరిగింది మరి కొన్నిచోట్ల మన బలగాలు తగిన చర్యలు గైకొంటున్నాయని ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు

జైసాల్మర్, బార్మర్ ప్రాంతాలలో పాకిస్తానీ దుండగులు ముఖ్యంగా ప్రవేశించారని బికానీర్ జిల్లాలోకి అక్రమంగా ప్రవేశించడానికి యత్నించిన వారిని తిప్పికొట్టడం జరిగిందని ముఖ్య మంత్రి తమ ప్రకటనలో పేర్కొన్నారు

పలుగురు పౌరులను పాకిస్తానీ దుండగులు హత్యచేసారని, ఇద్దరి గాయపరచారనీ మన పోలీసులకు సమాచారమందినది ఇద్దరు ముస్లిమ్‌లతో సహా 16మందిని ఎత్తుకుపోయారనీ పన్నెండు గ్రామాలను దోచుకున్నారనీ బార్మర్ జైసాల్మర్ ల అధికారులు నివ్వన తమకు తెలిపారని శ్రీ సుఖాడియా చెప్పారు

పశువులనుకూడా పాకిస్తానీ దుండగులు ఎత్తుకుపోయారు ఈ చర్యల ద్వారా ప్రజలలో భయోత్పాతం కలిగించడానికి పాకిస్తాని దుండగులు పర్యవిధాలా యత్నిస్తున్నారు సాహసోపేతులైన మన సైనికులను ఎదిరించలేక ఈ విధంగా పోరాట విరమణను ఉల్లంఘించి నిరాయుధులైన ప్రజలపై శాపాలనే పాకిస్తాన్ తనిధిమైన అశ్యాచారాలకు పాల్పడుతున్నదనేది స్పష్టమైనదని శ్రీ సుఖాడియా అన్నారు

బార్మర్ ప్రాంతంనుండి పాకిస్తానీ దుండగులను చాలావరకు తొలగించడం జరిగింది మిగతావారిని కూడా నిర్బంధించడం జరుగుతుంది మన విమానాలు దాడులు జరుపుతున్నాయనే ప్రచారం జాతీయ ప్రసారాన్ని మోసగించడానికి పాకిస్తాన్ యత్నిస్తున్నది. ఇటీవలి జరిపే చర్యలను కప్పిపుచ్చుకోవడానికి కూడా అసత్యప్రచారం చేస్తూ ఉండవచ్చు.

పాకిస్తానీ దుండగుల దోపిడివల్ల బాధకు గురియైనవారికి వెంటనే పరిహారం అందచేయడం జరుగుతుంది

(మిగతా 6 వ పేజీలో)

పాక్ నౌకపై సూయజ్ కోర్టులో ఫిర్యాదు విచారణ వాయిదా

సూయెజ్ సెప్టెంబర్ 30 (పి టి ఐ)

భారత దేశానికి రవాణా అవుతున్న సుమారు పది లక్షల డాలర్ల విలువగల మామూలు పామాయిల్‌ను "గార్డెన్ ఆఫ్ కరాచీ" అనే పాకిస్తానీ నౌక మండి దింపివేయడానికి ఉత్తర్వు చేయవలసిందిగా కోరుతూ ఇండియా దాఖలుచేసిన పిటిషన్ పై సూయజ్ కోర్టు విచారణను ఆదివారంవరకు వాయిదా వేసింది

ఈ పామాయిల్‌ను దింపడానికి ఆ నౌక కెప్టెన్ నిరాకరించాడు అయితే ఈ సేకు పరిష్కారం యేవరకూ ఆ నౌక కదలడానికి వీలులేదని కోర్టు తీర్పు ఇవ్వడానికి నిర్ణయం విధించింది బ్రిటన్‌కు చెందిన వ్యక్తి కెప్టెన్ గా ఉన్న ఈ నౌక పాకిస్తాన్‌కు అయిదాలనూ, మందుగుండు సామగ్రినీ కూడా తీసుకువెళ్ళవచ్చు.

భారత, పాకిస్తాన్‌లమధ్య "యుద్ధం" ఉన్నదనీ, ఈ నౌకను పాకిస్తాన్ ప్రభుత్వం తన పరం చేసుకున్నదనీ పాకిస్తానీ రాయబార శాఖాధికారి న్యాయవాది వాదించారు.

ఆ నౌకలోని సామానును మాత్రం పాకిస్తాన్ ప్రభుత్వం తన పరం చేసుకోలేదు కాబట్టి దానిని దింపవచ్చునని సదరు రాయబార శాఖాధికారి న్యాయవాది వాదించారు.

ఇది ఇలా ఉండగా, దీనిని రాజకీయ, మతపరమైన సమస్యగా చిత్రించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం యత్నిస్తున్నది.

పాకిస్తాన్ రాయబారి పజ్లాద్ హైదర్ గత శుక్రవారంతో సమావేశమైనారు. ఈ నౌక ప్రయాణం అవసరం కావడంవల్ల పాకిస్తాన్ రక్షణ క్షీణి దెబ్బతింటున్నదనీ, తద్వారా "ముస్లిమ్" ప్రయోజనాలకు భంగం కూడా కలుగుతున్నదనీ హైదర్ అన్నట్టు తెలుస్తున్నది.

కోర్టు నిర్ణయానికి వ్యతిరేకంగా అధ్యక్షుడు ఉత్తర్వు చేయవచ్చునికూడా హైదర్ కు ఆయన సూచించినట్టు నిశ్చయంగా తెలుస్తున్నది.

అయితే న్యాయశాఖ వ్యవహారాలలో హైదర్ జోక్యం చేసుకోవడం అవసరం లేదని పరిశీలకులు భావిస్తున్నారు

శాంతి సాధనకై మద్రాస్‌లో సహస్ర చండీ యజ్ఞం

మద్రాస్, సెప్టెంబర్ 30 (యు ఎన్ ఐ)

భారత దేశంలో శాంతియుత పరిస్థితి నెలకొనేలా అనుగ్రహించేటట్టు దుర్గాదేవిని ప్రసన్నం చేసుకునే నిమిత్తం ఇక్కడి మహాప్రచండీ యజ్ఞం ప్రారంభించారు

ఐదురోజులపాటు జరిగే ఈ యజ్ఞానికి శృంగేరి పీఠాధిపతి శ్రీ శంకరాచార్యులు ప్రారంభోత్సవం చేసారు.

దేశం నలుమూలలనుండి వచ్చిన వందమంది వేదపండితులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు

ప్రపంచ శాంతికి అన్నిరంగాలలోను ఇండియాకు విజయం చేకూరడానికి ఈ యజ్ఞం ఆరంభించినట్టు శృంగేరి మఠంవారు చెప్పారు.

రాజస్థాన్ అసెంబ్లీ నుండి వాకౌట్

జైపూర్ సెప్టెంబర్ 30 (పిటిఐ)

డిటెన్యూల విషయమై ప్రభుత్వం ఇచ్చిన సమాధానం పట్ల అసంతృప్తి తెలియజేస్తూ జన సంఘం ఎల్ ఎల్ ఎ. డిటెన్యూనిని విడుదల చేయడం వాకౌట్ చేసారు వాకౌట్‌కు ముందు సభలో గందరగోళం జరిగింది

మద్యనిషేధశాఖ నుండి తొలగించే 1800 మందికి వేరే ఉద్యోగాలు

ప్రభుత్వ వివరణ: దొంగసారాతయారు చేసే వారిపై కఠినతర శిక్షలు విధించాలని యోచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 30

దొంగసారా ఉత్పత్తి చేసేవారికి శిక్షను విలయినంత కఠినతరం చేసే విషయమై రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నది.

దొంగసారా ఉత్పత్తి చేసేవారికి శిక్షలు తగినంత కఠినతరమైన శిక్షలు విధించడానికి అధికారం కల్పించే నిమిత్తం బిల్లును తయారుచేయడానికి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిక్కడ పత్రికా సమావేశంలో చెప్పారు

నేడు జరిగిన మంత్రివర్గ సమావేశంలో మద్య నిషేధ శాఖ పునర్వ్యవస్థీకరణకు అంగీకరించారు. ఈ పునర్వ్యవస్థీకరణ ఫలితంగా 1800మందికిపైగా ఉద్యోగులను రిట్రెంచిచేయవలసివస్తుందిఅయితే వీరందరికీ ఇతర శాఖలలో ఉద్యోగాలు చూపెడతారని ఆ ప్రతినిధి వివరించారు. మద్యనిషేధ శాఖలో 1600 మంది గార్డులు 118 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు 25మంది సెట్ ఆఫీసరు అదనంగా ఉన్నట్టు నిర్ణయించారనీ వీరిని రిట్రెంచి దేని ఇతర శాఖలలో ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని ఆ ప్రతినిధి చెప్పారు.

పాకిస్తాన్ అభ్యర్థనకు చిలీ తిరస్కృతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30 (పి టి ఐ)

చిలీకుండి అయిదాల పరపాలకై ఒప్పందం కుదుర్చుకోవడానికి పాకిస్తాన్ అభ్యర్థనను చిలీ ప్రభుత్వం తోసిపుచ్చింది.

యుగోస్లావ్, భారత మైత్రి దృఢతరం కాగలదని రాధాకృష్ణన్ అభిభాషణ

జెల్ గ్రేడ్, సెప్టెంబర్ 30 (పి. టి. ఐ)

భారత యుగోస్లావియాలమధ్య ఇప్పటికే దృఢంగా ఉన్న సంబంధాలు తమ పర్యటనవల్ల మరింత పటుత్వం కాగలదని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు ఇక్కడ తమ ఆశాభావం ప్రకటించారు.

యుగోస్లావియా "మాకు విశ్వాస పాత్రమూ నిస్వార్థమూ అయిన మిత్రదేశం" అని రాష్ట్రపతి అన్నారు.

డాక్టర్ రాధాకృష్ణన్ నేటి మధ్యాహ్నం ఇక్కడకు వచ్చారు. భారత దేశాధినేతగా ఆయన ఇక్కడకు అధికార హోదాలో రావడం ఇదే తొలిసారి.

యుగోస్లావియా అధ్యక్షుడు టిటోతో ఇంకా ఇవ్వవలసి ఉండగా నుండి పూర్తిగా కోలుకోనందువల్ల రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు విమానాశ్రయం వద్ద హార్జెమెటు అధ్యక్షుడు ఎడ్వర్డ్ కార్‌డెల్ స్వాగతం చెప్పారు.

టిటో అస్వస్థులుకావడంవల్ల రాష్ట్రపతి విశ్రాంతిలోను ఆయన త్వరలో వేగోలుకోగలరని డాక్టర్ రాధాకృష్ణన్ తమ ఆశాంక వ్యక్తం చేసారు

పెడరల్ వ్యవస్థ ప్రజాస్వామ్యం సోషలిస్ట్ లక్ష్యాలు ఇరుదేశాలూ పంచుకొనేవి అని రాష్ట్రపతి అన్నారు

పాకిస్తాన్‌తో ఇటీవల సంఘర్షణపంథ వించినప్పుడు 'మీ సానుభూతి మాకు లభించినదని' రాష్ట్రపతిఅన్నారు. "అంతే

(మిగతా 6 వ పేజీలో)

నగరంలో సినిమా టికెట్లధర హెచ్చింపు నేటినుండి కొత్తరేట్లు అమలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ సెప్టెంబర్ 30

నగరంలోను, నగర పరిసరాలలోను ప్రజల వినోదానికి ప్రధాన మార్గమైన సినిమాలకు కూడా రేపటినుండిలాల్ రేట్లు పెరుగుతున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం వినోదపు పన్ను హెచ్చించి నందువల్ల సినిమా రేట్లను పెంచక తప్పలేదని సినిమాహాలుల యజమానుల సంఘాధ్యక్షుడు శ్రీ రమేశ్ చంద్రలాహా, నేటి సాయంత్రం ఒక

(మిగతా 6 వ పేజీలో)

చైనాలో భారీ ఎత్తున సైనిక సన్నాహాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30 (యుఎన్ ఐ)

చైనాలో భారీఎత్తున సైనిక సన్నాహాలు జరుగుతున్నవనీ ఇటీవలచైనాలో పర్యటించివచ్చిన జపాన్ పౌరులు ప్రకటించారు.

సైనికులతో క్రిక్కిరిసిన ప్రయిమ్లు దక్షిణ ప్రాంతానికి పోతుండడం వారు చూసారు దేశమంతటా విమానాశ్రయాలలో పెక్కు జెట్ విమానాలను సిద్ధంగా పెట్టిఉన్నారని కూడా వారు పేర్కొన్నారు నగరాలు, పట్టణాలలో సైనికదళాలు సంచరించడం కనబడుతున్నాయి. సివిలియన్ ప్రజలు విస్తృతంగా సైనిక శిక్షణ గరపుతున్నారు.

సైనిక శిక్షణ సైనిక సన్నాహాలు పైవాడకీణ ప్రాంతంలో మరీఉధృతంగా సాగుతున్నాయి. ఈ సంవత్సరం వేసవిలో క్వాంగ్‌టంగ్ రాష్ట్రంలో 80వేల మందికి పైగా సైనికులు సైనిక శిక్షణలో శిక్షణ పొందారు పుకీలిన్ రాష్ట్రంలో దాదాపు ఆరు లక్షల మంది సైనిక శిబిరాలకు హాజరైనారు

కాంటన్ నగరం మండి వృద్ధులు స్త్రీలు, పిల్లలను తరలిస్తున్నట్టు హాంకాంగ్‌కు అందిన వార్తలు పేర్కొంటున్నాయి. పెక్కు అంతస్థులతో కూడిన పెద్దపెద్ద భవనాలలో ప్రజలు అంతస్థులను విమాన దాడుల రక్షణ సాధనాలుగా మార్చి వేసారు.

ఫ్యాక్టరీలు, వ్యాపార సంస్థలు ప్రత్యేకంగా రక్షణ దళాలను ఏర్పాటు చేసుకోవాలని ఉత్తరువులు జారీ చేయడం జరిగింది విమాన దాడుల రక్షణలో ప్రజలకు శిక్షణ జరపడానికి కాంటన్‌లో ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసారు.

అణ్యస్త్ర యుద్ధానికి కాంటన్‌లో సర్వసన్నాహాలు చేస్తున్నారని హాంకాంగ్‌లో వెలువడిన వార్తలు తెలుపుతున్నాయి.

రెమీ
చేతి వాడండి
అసలైన మరియు ప్రముఖ్యమైన సౌందర్యమునకు

ఈ రోజున (1-10-65) 2 ఆటలు : 6-15, 9 30
సాయంత్రం 6-15 గంటల ప్రదర్శనకు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్య అతిథిగా విచ్చేస్తారు
గ్రేట్ ఓరియంటల్ సర్కస్
పెరేడ్ గ్రౌండ్స్, సికిందరాబాద్



అక్టోబర్ 2, 3, 4, 5 తేదీలలో రోజు 3 ఆటలు : 3-00, 6-15, 9-30 గంటలకు
గ్యాలరీకి తప్ప మిగిలిన తరగతులన్నిటికీ పర్మనెంట్ అడ్వాన్స్ బుకింగు ప్రతిరోజు ఉదయం 8 నుంచి 11-00 గంటల వరకు వుంటుంది ఫోన్ : 76018
త్వరలో హైదరాబాద్ గోషామహాల్ కు వస్తుంది. తెరిచి చిరీక్షించండి.

పంచాంగం

శుక్రవారం, అక్టోబరు 1

వ్యక్తి శ్రీ చాంద్రమాన విశ్వావసు నామ సంవత్సర భాద్రపద శుక్ల పక్షమి రాత్రి (శుక్రవారం జాములు) గం. 5-55 నిం॥వరకు తదుపరి అష్టమి శ్వేత మధ్యాహ్నం గం 12-39 నిం॥వరకు తత్పశ్చాత్ మూలవర్జ్యం రాత్రి గం 9-14 నిం॥తరువాత గం 10-57 నిం॥వరకు.

దినమంతయూ వర్జ్యపాధారణముగా శుభము. ఉదయము కొత్త వ్యాపారములను ప్రారంభించుటకూ, వ్యాపార ఒప్పందములకూ, గృహములు, భూములు కొనుగోలు చేయుటకూ, క్రీడారంగ సంబంధ వినియోగములకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ శుభము.

మధ్యాహ్నం పాయం సమయములు వినోదరంగ పథకాలకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, వ్యాపారపు ఒప్పందములకూ గృహములు, భూములు కొనుగోలు చేయుటకూ, ప్రయాణములకూ పెళ్ళు లేవనకూ అనుకూలము.

వ్యాపార రంగం:- కొండ బంగారములూ స్టాకులూ, షేర్లు ధర హెచ్చును నూనెలు, సుగంధములు, వ్రత్తి, అవసరాల యథాతథముగా మనుగును.

ఆంధ్రభూమి

శుక్రవారం 1 అక్టోబర్ 65

వైదేశిక విధానపు మూలప్రయోజనం

ప్రస్తుత వైదేశిక విధానంగురించి లోతుగా పునరాలోచన జరుగుతున్నదని ప్రముఖులైన కొందరు పెద్దలు అంటున్నారు. కామన్వెల్తులో సభ్యత్వం, అలీనవిధానం, అణుబాంబు ఉత్పత్తి—మొదలైన సమస్యలను కొత్త దృక్పథంతో పరిశీలించవలసిన అగత్యం వచ్చిందిగాని, తొందరపడి నిర్ణయాలు తీసుకోరాదంటున్నారు.

అంతవరకూ నిజమే; తొందర పడకూడదనే హితోక్తితో ఎవరికీ వివాదం లేదు. వైదేశిక విధానాన్ని పునఃపరిశీలన చేయవలసి ఉంటుందనే నివాదం నేటి అసాధారణ పరిస్థితిలో మన ఉద్యోగాలకు సంతృప్తినిస్తుందేమోగాని, ఆ నివాదానికి స్పష్టమైన ఆధారంలేదు; ఉండలేదు. ఆ విధానాన్ని మార్చాలనే ముందు మన కొక విధానం ఉందో లేదో చూసుకోవాలి. ఒకవేళ ఉంటే, రాజ్యాంగ సూత్రాలకు సిరంగా నిలిచి పోయిందా? లేక ఎప్పటికప్పుడు మారుతున్నదా? ఎప్పటికప్పుడు పరిస్థితులను బట్టి అనివార్యంగామారుతూ వస్తున్న ఒక విధానాన్ని యిప్పుడు కొత్తగామార్చడమేమిటి? మన ప్రమేయం, ప్రయత్నంలేకండానే అది మారుతూంటుంది. మన సంస్థిరంగా ఉన్నా, అవతలి వాళ్లు తమ వైఖరిని, ప్రవర్తనను మార్చుకుంటారు. అప్పుడు మనం మార్చడమనే ప్రసక్తి ఉండదు. అటువంటి వచ్చిన మార్పునకు ఎలా ప్రతిస్పందించామనేది ఒక్కటే ముఖ్యం. ప్రతిస్పందన లేక పోతే నష్టపడతాము.

వైదేశిక విధానం అనేది ముందుగా తయారు చేసి విడిగా ఉంచుకోగల చట్రం కాదు. అన్నిటికీ మూలకుదురు మన జాతీయ స్వప్రయోజనం. ఏ దేశానికైనా అంతే. దేశీయ స్వప్రయోజనాలకోసం అనుసరించే విధానాన్ని పొడిగిస్తే అదే వైదేశిక విధానం అవుతుంది. మొదటిది సవ్యంగా లేనప్పుడు రెండవది అయోమయంలో పడి నష్టం కలిగిస్తుంది. రెండూ వేర్వేరుగా చూస్తే మన సమస్యలేమిటనేది సరిగా బోధపడదు. అందువల్లనే ఎటూ తేల్చుకోలేక నేడు గజిబిజిలో పడ్డాము.

పైగా "వైదేశిక విధానం" పేరిట అమెరికా, రష్యా, బ్రిటన్, చైనా, వగైరా దేశాలు ఏవేవో మార్గాలు అనుసరిస్తున్నాయంటే, వాళ్ల అవసరాలకూ మన సమస్యలకూ ఎక్కడా సంబంధంలేదు. వాళ్లకేవో పాలసీ చట్రాలు ఉన్నాయి కాబట్టి, మనంకూడా ఒక చట్రం పర్చుకుని అందులో యిమిడిపోవాలనుకోవడం అసందర్భం.

చారిత్రిక కారణాలవల్ల, పరిణామాలవల్ల అమెరికాపై కొన్ని బాధ్యతలు వచ్చి పడ్డాయి. ఒక విశాల సామ్రాజ్యం విచ్ఛిత్తి అయి నాక బ్రిటన్‌కు కొన్ని శేష సమస్యలున్నాయి. మిగిలిన ఎస్టేటును సంరక్షించుకోవడం. దేశంలోని పరిశ్రమలకు మార్కెట్లు పెంచుకోవడం—వాటితో బ్రిటన్ తాపత్రయపడుతున్నది అలాగే రష్యాకు ప్రత్యేక సమస్యలున్నాయి. రష్యా—అమెరికాలు ప్రపంచంలోకల్లా పెద్ద పాపుకార్లు కాబట్టి ఎక్కడికక్కడపోటీలుతప్పవు చైనాను సామ్రాజ్య విస్తరణ కాంక్ష పీడిస్తున్నది

పై రాజ్యాలకూ మనకూ ఒక పెద్ద వ్యత్యాసం ఉంది. అవి ఎల్లప్పుడూ స్వతంత్ర రాజ్యాలు. కానిసత్వంనుండి మనం విముక్తిపొంది వద్దెని మిది సంవత్సరాలైంది. అంతేగాక దేశం రెండుగా చీలిపోయింది ఖౌగోళికంగా మనది పెద్ద దేశమైనా, బ్రహ్మాండమైన సంఖ్యలో జనాభా ఉన్నా, ఆ రెండింటికీ తగినంత ఆర్థికబలం, ఆయుధబలం యింకా రాలేదు మన యిల్లు గులచేసి బ్రిటిష్ వాళ్లు వెళ్లిపోయారు అంచేత అభివృద్ధి కార్యక్రమాలను ఓనమాలనుండి ప్రారంభించవలసి వచ్చింది.

దానికోసం సాయికార్ల సహాయంకావాలి; ఆ జాతీయ స్వప్రయోజనాన్ని సాధించడానికి ఉపకరించే విధానాన్నే వైదేశిక విధానం అనుకోవచ్చు. అంతకుమించి మనకేవో అంతర్జాతీయ బాధ్యతలున్నాయనుకోవడం భ్రాంతి. అలీనవిధానం అంటే ఏమిటి? అందర్నీ మెప్పించాలనుకున్న మనకు యిదాళ సహాయం చేసేవాళ్లు లేకపోయారు. అమెరికా మిలిటరీ కూటాలలో చేరిన పాకిస్తాన్‌కు యిదాళ చైనాసుండి సహాయం లభిస్తున్నది లదా పరే పాకిస్తాన్‌కు కావలసినవన్నీ అమెరికా సమకూరుస్తున్నది. మనకు యిదాళ అమెరికా యిచ్చిన ధనసహాయం ఆగిపోయింది. మనం ప్రయత్నంలేకండానే అది మారుతూంటుంది. మనం స్థిరంగా ఉన్నా, అవతలి వాళ్లు తమ వైఖరిని, ప్రవర్తనను మార్చుకుంటారు. అప్పుడు మనం మార్చడమనే ప్రసక్తి ఉండదు. అటువుండ

అవసరచర్యగా రాష్ట్రంలో చెరువుల మరమ్మతులు

మంత్రివర్గ సమావేశం నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 30

రాష్ట్ర మంత్రివర్గం వేడిక్కడ సమావేశపై చెరువులమరమ్మతు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని నిర్ణయించినది.

సమావేశానంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతినిధి గండు పడిన చెరువుల మరమ్మతులకు ప్రాధాన్యం ఇస్తారని తర్వాతనే కొత్త చెరువు నిర్మాణం చేపడతారని చెప్పారు.

ఆహారోత్పత్తిని పెంచడానికి చెడిపోయిన చెరువుల మరమ్మతులు చాలా అవసరమని అన్నారు.

రాష్ట్రం మొత్తంమీద కాలావరణ పరిస్థితులను పరిశీలించిన మంత్రివర్గం చిత్తూరుజిల్లాలో వర్షాలు వంత్పత్తి కరంగాలేనిదృష్ట్యా ఇరిగేషన్, మంచినీటి సరఫరా పారిశ్రామికరంగం అజిల్లాలో నిర్మాణానికి బడుజేతం రూపాయలు మంజూరు చేసినది.

రాష్ట్రంలో కాలావరణ పరిస్థితులు వంత్పత్తికరంగా లేనప్పటికీ రక్షణ దృష్టిలో తోడ్పడటానికి ప్రజలు తమంత తామే ముందుకు వచ్చారని అన్నారు

విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలోనున్న ప్రాంతాలలో అనావృష్టివల్ల దెబ్బ తిన్నందున ఆరెండుజిల్లాలకు రెండేసి లక్షలచొప్పున ప్రభుత్వం మంజూరు చేసి. కడపజిల్లాలో ఈపారి వంటదినుల కాగా ఉండవచ్చునని అంటున్నారు

ఫిబ్రవరి నాటికి నాలుగవ ప్రణాళిక ముసాయిదా సిద్ధం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30 (యుఎన్ఐ)

భారత-పాకిస్తాన్ యుద్ధంవల్ల పనికి అంతరాయం కలిగివస్తుటికి కాలగవ ప్రణాళిక రచన వచ్చే ఫిబ్రవరి నాటికి పూర్తి కాగలదని భావిస్తున్నారు. అయితే ఇప్పుడు ప్రణాళికలో దీర్ఘకాలిక రక్షణావసరాలకు ఇతోధిక ప్రాధాన్యముంటుంది.

పోరాట విరమణ గురించిన భాగమే ఆదేశ పూర్వకమైనది

భద్రతా మండలి తీర్మానంపై మీనన్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30 (పిటి)

భద్రతామండలి ఇటీవల ఆమోదించిన తీర్మానంలో పోరాట విరమణకు సంబంధించిన భాగం సమితి చార్టర్ 7వ అధ్యాయంకింద ఆదేశపూర్వకమైనదని, పాకిస్తాన్ ఆ తీర్మానభాగాన్ని అమలుపరిస్తేతప్ప తక్కిన తీర్మానంపై పరిశీలనకు పరిగణనకు రానిరీతిలో కొట్టివేస్తానని శ్రీ వి కె కృష్ణమీనన్ చిన్న ఇక్కడ విదేశ వ్యవహారాల భారతీయ మండలిప్రత్యుత్తరించిన సభలో అన్నారు

కొత్త వరపరాలు, పాయగుల సమకూర్చుపడం ద్వారా నిల్వలు కొనుక్కోవడానికి మాత్రమే ప్రస్తుత పోరాట విరమణ ఉపయోగించుకోవాలన్న పాకిస్తాన్ యత్నాన్ని ప్రతిఘటించాలని శ్రీ మీనన్ పిలుపునిచ్చారు

భద్రతామండలి గనక తన తీర్మానం అమలు జరుపాలని భావిస్తున్నట్లయితే టర్కీ, ఇరాన్ ఇంకే ఇతర దేశమైనా పాకిస్తాన్‌కు యుద్ధ సహాయం అందజేయకుండా నిరోధించాలనికూడ శ్రీ మీనన్ అన్నారు.

పాకిస్తాన్ పేరు ముందుకు కదలకుండా ముఖ్యమైన కీలక ప్రాధాన్యం కల స్థావరాలను స్వాధీనపరుచుకొంటుంటే ఇండియా పక్షపాతంగా పోరాట విరమణ పాటించాలని భద్రతామండలి కోరజాలదని శ్రీ మీనన్ స్పష్టపరచారు

జనరల్ అసెంబ్లీ కమిటీ పదవికి ఇండియా ఎన్నిక

ఐక్యరాజ్యసమితి సెప్టెంబర్ 29 (పిటిఐ)

సమితి ధర్మ కర్తృత్వంలోని ప్రశ్నలు, వ్యయ పాలన ప్రతిపత్తి తదితర ప్రాంతాలు వ్యవహారాలను పరిశీలించే జనరల్ అసెంబ్లీ చతుర్థ సంఘం సమావేశకర్తగా భారత ప్రతినిధి శ్రీ కె నట్వార్ సింగ్ ఎన్నికైనారు ఆమెకు ప్రతినిధి ప్రతిపాదించగా సింహళం మరియు వెనెజులా ప్రతినిధులు శ్రీ సింగ్ అభ్యర్థిత్వాన్ని బలపరిచారు

పాక్ అసత్య ప్రచారం ఖండన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 (పిటిఐ)

ఇమ్రాన్ శ్రీనగర్ మధ్య టెలిఫోన్ టెలిగ్రాఫ్ సంబంధాలు అతిక్రమించారాలు చేసి వేసినట్టు పాకిస్తాన్ రేడియో చేసిన ప్రచారాన్ని అధికార ప్రతినిధి ఒకరు ఖండించారు.

దక్షిణాఫ్రికా ప్రతినిధి ప్రసంగిస్తుండగా సమితిలో వాకౌట్

ఐక్యరాజ్యసమితి సెప్టెంబర్ 30 రాయిటర్

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో నిన్న దక్షిణాఫ్రికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ గార్డ్ ముల్లర్ ప్రసంగం చేయడానికి వేదిక వద్దకు రాగానే ఆసియా ఆఫ్రికా సభ్యులంతా వాకౌట్ చేశారు.

నేనీ ప్రతినిధిలేదా ఇలా అన్నారు: ఈ పెద్దమనిషి కొంత మంది దమన నీతి పరులకు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తాడు. తమ దేశంలోనే బానిసలుగా తయారైన 160 లక్షల మంది దక్షిణాఫ్రికా ప్రజలకు ఈయన ప్రాతినిధ్యం వహించడు."

ఆ తర్వాత ఆయన వాకౌట్ జరిపారు. తక్కువ సార్లు ఆయన మాట్లాడారు.

ప్రానితెక్కువున్న తమ ప్రసంగాన్ని వేదికముందు ముల్లర్ గారి ప్రతినిధి విమర్శలు నిరాధారమైనవని. ప్రస్తుత పరిస్థితిలో అనవసరమైనవని సమితి గౌరవానికి ఈ చర్య భంగకరమని అన్నాడు.

అక్టోబర్‌లో కేరళకు 45 వేల టన్నుల బియ్యం సరఫరా

త్రివేంద్రం, సెప్టెంబర్ 29 (పిటిఐ)

అక్టోబర్ నెలలో కేరళకు 45 వేల టన్నుల బియ్యం సరఫరా చేస్తాయి.

"మోరల్ అండ్ పోలిటికల్ హైజీన్ అసోసియేషన్" వారు ఇటీవల సిరి హింసకు బలిఅయిన అధ్యయన కేంద్రంలో ఉపకులపతి శ్రీమతి పద్మాలక్ష్మి గత 24 వ తేదిన బహుమతులను ప్రదానం చేసిన దృశ్యం.

భారత-పాకిస్తాన్ సంఘర్షణపై యుగోస్లావియా సమగ్రపరిశీలన

బెల్గ్రేడ్, సెప్టెంబర్ 30 (పిటిఐ)

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ తమ పర్యటన సమయంలో యుగోస్లావ్ నాయకులతో జరిపే చర్చలలో భారత-పాకిస్తాన్ సంఘర్షణ ప్రధాన స్థానం వహించనున్నది గనుక యుగోస్లావ్ విదేశాంగశాఖ ఈ అంశంపై అన్ని కోణాల నుండి సమగ్రపరిశీలన జరిపినదని పి.టి.ఐ. విలేకరి ఆర్. వరదాచారి వ్రాస్తున్నారు

భారత-పాకిస్తాన్ పోరాటం శిఖరాగ్రంలో ఉన్న రోజులలో యుగోస్లావ్ అధ్యక్షుడు మార్షల్ టిటో భారతరాయబారి ఆర్.ఎస్. మణి బెయోగ్రాడ్‌లోని తమ నివాసానికి విలిపించి ఈ సంఘర్షణకు సంబంధించిన అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు

ఈ పోరాటం విషయాన్నిమీద తీవ్రతరంగా పరిణమించి పెద్దమలుపు తిరిగి ఉన్నదని, అన్యరాజ్యసమితిద్వారా ఈ పోరాటాన్ని విరమింపజేయడానికి వెంటనే కృషిజరగాలని ప్రయత్నించడంలో యుగోస్లావ్ నాయకులు ఎంతమాత్రం సంకోచించలేదు.

జాతీయ రక్షణనిధికి విరాళాలు

హైదరాబాదు, సెప్టెంబర్ 30

జాతీయ రక్షణనిధికి గాను ముఖ్యమంత్రికి దిగువ విరాళాలు అందాయి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు శివన్నగూడెం నల్గొండజిల్లా రూ. 116-00

గ్రామ పంచాయతీ కమిటి నల్గొండ జిల్లా రూ. 310-00

మహిళా మండలి నీలిపూడు కృష్ణాజిల్లా రూ. 310-00

గ్రామ పంచాయతీ సంఘం నల్గొండ జిల్లా రూ. 216-00

గ్రామ యువజన కాంగ్రెసు సంఘం అరుండపాలెం పశ్చిమగోదావరి జిల్లా. రూ. 100-00

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి యానాసూన్ ఎర్రగట్ల జగిత్యాల జిల్లా రూ. 82-55

యస్ వి యస్. యం ఆర్ పి. ఉన్నత పాఠశాల విద్యార్థులు రంగంపేట తూర్పు గోదావరి జిల్లా రూ. 82.44

ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులు చేరంచర్ల కర్నూలు జిల్లా రూ. 76-80

జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు గ్రామస్థులు, అంగలూరు కృష్ణా జిల్లా రూ. 73.80

స్పెషల్ పంచాయతీ కమిటి ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు నందిలూరు. గుంటూరు జిల్లా రూ. 65-00

పట్టణ నిర్మాణ కేంద్రం తరగతులు 11వ వార్డు ఉపాధ్యాయులు విద్యార్థులు గుడివాడ కృష్ణాజిల్లా రూ. 61-89

జాన్సీ లక్ష్మీబాయి మహిళా మండలి పద్మనాభపురం విశాఖపట్నం జిల్లా 58-00

మెదక్ జిల్లా అనంతవరం గ్రామ పాఠశాలవిద్యార్థులు రూ. 39-40

ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు మూచిరెడ్డిపల్లి జామాబాద్ జిల్లా రూ. 10-30

పి యస్ ఎలిమెంటరిపాఠశాల విద్యార్థులు, ముప్పళ్ళపాడు నెల్లూరు జిల్లా 8-75.

శ్రీ ఆర్. రఘుబాబు 8వ ఫారమ్ వ. శ్రీ ఆర్. విజయపాలరావు వాగార్జునసాగర్ జామ్ రూ. 5-12

ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, సూర్యల్. మహబూబ్ నగర్ జిల్లా రూ. 2-96.

పి ఎస్ ఎలిమెంటరి పాఠశాల విద్యార్థులు. చిలకపాడు గుంటూరు జిల్లా రూ. 2-00.

నూజివీడు ఆంధ్రాబ్యాంక్ సిబ్బంది సభ్యులు తమ ఒకరోజు వేతనం రూ. 70-00.

నుద్రాము లోని ఇ.ఐ.డి ప్యారీ గ్రూప్ ఆఫ్ కంపెనీ రూ. 60 000-00.

కేంద్ర పౌర సంఘం హైదరాబాదు రూ. 1,001-00.

హైదరాబాదు వర్తకసంఘం. హైదరాబాదు రూ. 8 000-00.

కె బి లాల్ ఐ ఎ ఎస్ శాస్త్రదర్శి హెచ్ హెచ్ ఎం ఎ రూ 55-00

రోటరీక్లబ్. అనంతపురం రూ. 516-00

అగ్నిపర్వతం ప్రేలిన సంఘటనలో మృతులు 8వేలకైమాటే

మనీలా సెప్టెంబర్ 29 (ఎఫ్ పి)

'టాల్' అగ్నిపర్వతం ప్రేలిన సంఘటనలో మృతుల సంఖ్య రెండు వేల వరకు ఉండవచ్చునని అంచనా

మృత కళేబరాలకోసం మొలబంటి బురదలో అన్వేషణ ప్రయత్నాలు జరిగాయి. ఇతే నిన్నటి ప్రమాదానికి తోడు వేడు భూమి కంపించింది.

అగ్నిపర్వత ప్రాంతానికి ఎవరూ వెళ్ళకూడదని ఫిలిప్పీన్స్ ప్రెసిడెంట్ ఉత్తర్వులు జారీ చేసారు.

యుద్ధం చేస్తుండగా కురాన్ చదవాలని పాకిస్తానులకు ఆదేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30 (పిటిఐ)

కాశ్మీర్‌లోకి పాకిస్తాన్ దొంగ దాటుగా పంపిన సాయుధ దుండగులకు "జిహాద్ కర్ఫ్" అన్న పేరిట పాకిస్తాన్ ఎందుకు పెట్టినదో?

17వ శతాబ్దంలో మొగల్ సామ్రాజ్యంలో మస్లింలు జిహాద్ కర్ఫ్‌లో ఉన్నకాలంలో ఖురాన్ పవిత్ర గ్రంథం పట్టుకొని ఇండియాపై ఈవాడు జరుపుతున్న తన దండయాత్రకు మత సంబంధమైన యుద్ధమన్న రూపమివ్వడానికే పాకిస్తాన్ ఈ పేరు పెట్టుకున్నది.

పటుబలిపరిపాలనా ప్రతి పైనికుని వద్ద ఈ విషయాన్ని రుజువుపరచే పత్రాలు ఉన్నాయి.

పైనికులందరికీ కురానులోని శ్లోకాలను కొన్నిటిని వరి ముద్రించిన పత్రాలను ఇచ్చారు తమ గురితప్పరాదని జిల్లాను ప్రాంతాలలో కురాన్ చదువాలని పైనికులందరికీ ఆదేశించారు.

సోవియట్ కృషికి బ్రిటన్ ప్రశంస

క్లాక్ పూల్, సెప్టెంబర్ 29 (రాయిటర్)

భారత పాకిస్తాన్ దేశాల మధ్య వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికి సోవియట్ ప్రభుత్వం చేస్తున్న కృషిపట్ల బ్రిటిష్ విదేశాంగ మంత్రి మైఖేల్ స్టీవార్ట్ నేడు హర్షం ప్రకటించారు.

లేబర్ పార్టీ మహాసభలో విదేశాంగ వ్యవహారాలపై చర్చను ప్రారంభించిన సందర్భంలో స్టీవార్ట్ పైవిధంగా అన్నారు.

సినిమా డైరీ

తెలుగు

దీపక్	- మనుషులు-మమతలు
నటరాజ్	- మనుషులు-మమతలు
ప్రభాత్	- విశాలమనస్సు
ప్యారడైజ్	- సి. ఐ. డి
కమల్	- జ్వాలాదీప రహస్యం
రాజేశ్వరి	- జ్వాలాదీప రహస్యం
అంజలి	- విశాల హృదయాలు
దిల్షాద్	- విశాల హృదయాలు
సాగర్	- సి. ఐ. డి
రహస్ మహల్	- దేవత
అలంకార్	- ఆత్మబలం

హిందీ

బసంత్	- వక్
ఆలోక్	- మహాభారత్
లిబర్టి	- మేరేసనమ్
ప్రకాశ్	- ఉడన్ ఖటోలా
అజంతా	- వక్
నవరంగ్	- లీడర్
మనోహర్	- నిపాస్
హ్యాలెక్	- నిపాస్
మినర్వా	- బేదాగ్
రాయల్	- బేదాగ్

ఇంగ్లీషు

ప్లాజా	- "ది సీక్రెట్ 7"
డ్రీమ్‌లాండ్	- ఎ హార్డ్ డేస్ నైట్
ఎంపిరి	- బ్యాచిలర్ ఆఫ్ హార్ట్స్
జమ్‌రూడ్	- కింగ్ హాంగ్ వర్సస్ కాంగ్
టివోలి	- "కింగ్స్ ఆఫ్ ది పవర్"
లైట్ హౌస్	- లాస్ట్ డేస్ ఆఫ్

గత మూడు రోజులుగా సంకేతంలేదు.

ఆకాశవాణి

శనివారం 2-10-1965

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్ట్జ్)

ఉ: 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని (విజయవాడ నుండి కిలె) 6-55 సూక్ష్మవార్త 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి కిలె) 7-30 డి జరోజ వివాయశాహపధ్వని (అది) 7-45 మగం సంగీత్. భజన్ 8-00 ఆంగ్లంలో వార్తలు 8-15 సంకీర్తనం 8-30 విజయవాడవలె 9-00 కాలావరణ మూచన, ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 తరువాతరాధి! యువజన కార్యక్రమము 1-30 చిత్రపథ పే 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 కాలావరణ మూచన సుగం సంగీత్, భజన్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 చహాల్ పహల్ 3-00 కన్నడ శ్రోతలకు 3-15 మరాటి శ్రోతలకు 3-30 కాలావందం 40-00 ప్రసార సమాప్తి

సా: 5-30 సాయిక ప్రకటనలు 5-35 హరికథా ప్రసంగం. కనకదుర్గ పూజా మహిమ విజయవాడ నుండి కిలె) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రముఖాంశం 6-30 వ్యవసాయ విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 విశేషాలు. ధరలు కాలావరణం 7-30 చిత్రసీమ 7-45 రాజమార్గము పద్యరూపకం 9-00 బాపూ మహాకవి పద్యాంజలి (హిందీ) 8-10 మగం సంగీత్ భజన్ 8-20 గాంధీజీ-రూహ్-ఇ-ఇన్సాయత్ ప్రసంగం (ఉర్దూ) 8-20 ప్రసంగం 8-45 విరామ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 10-00 అఖిల భారత సంగీత కార్యక్రమము ఢిల్లీ నుండి కిలె) 11-05 కాలావరణ మూచన, జనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

266.6 మీ (1180 కిలోహెర్ట్జ్)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోహెర్ట్జ్)

సా: 5.30 నుండి రా: 9-30

349.42 మీ (858.6 కిలోహెర్ట్జ్)

హైదరాబాద్ మాత్రమే

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

ప్రసారము 1 తరువాయి

60.12 మీ (499 కిలోహెర్ట్జ్)

8-00 హైదరాబాద్ . వలె 9-00 కాలావరణ మూచన ప్రసార సమాప్తి

42.02 మీ 7140 కిలోహెర్ట్జ్

హైదరాబాద్ మాత్రమే

మ: 12-30 హైదరాబాద్ ఎ వలె 2-01 కార్య సంగీతం 2-10 అంజలి 2-30 వి ఎస్. అనంతరామరావు. వీణ 3-30 హైదరాబాద్ ఎ వలె 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోహెర్ట్జ్)

సా: 6-30 హైదరాబాద్ ఎ వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వలె 8-00 డి పరోజ 8-55 హైదరాబాద్ ఎ వలె 9-15 జానపద గేయాలు 9-30 హైదరాబాద్ ఎ వలె 11-00 కాలావరణ మూచన, ప్రసారసమాప్తి జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్ట్జ్)

ఉ: 6-30 సుప్రభాతం, ప్రసారవిశేషాలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 6-55 సూక్ష్మవార్త 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ: దేశభక్తి పాటలు 7-30 పాల వెల్లి 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాద్ వి వలె 9-00 ప్రసార సమాప్తి

మ: 12-30 కార్మికులకార్యక్రమము (హైదరాబాద్ నుండి కిలె) 1-30 వార్తలు! వ్యాఖ్యలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 కాలావరణ మూచన ప్రసార సమాప్తి.

సా: 5-30 సాయిక ప్రకటనలు 5-35 హరికథా ప్రసంగం. కనకదుర్గ పూజా మహిమ ప్రయాగ సంగీతాలాప్రీ 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రముఖాంశం (హైదరాబాద్ నుండి కిలె) 6-30 వ్యవసాయి విషయాలు (హైదరాబాద్ నుండి కిలె) 7-00 తెలుగులో వార్తలు 7-15 విశేషాలు ప్రకటనలు ధరలు. కాలావరణము 7-30 కాలా చిత్ర సమీక్ష 7-40 పల్లెపాట 7-45 రాజమార్గం పద్యరూపకం (హైదరాబాదు నుండి కిలె) 8-00 కల్పలత-శ్రోతలు కోరిన పాటలు 8-45 విరామ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-25 విరామ సంగీతం 10-00 అఖిల భారత సంగీత కార్యక్రమము సంప్రదాయ భక్తి సంగీతం (ఢిల్లీ నుండి కిలె) 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 కాలావరణ మూచన, ప్రసారసమాప్తి జనగణమన.

భూదానమండలి నిర్ణయం అమలులో చిక్కులు

(2వ పేజీ తరువాయి)

కాస్త కర్యం ఉన్న భూములున్నవారు ఎక్కువ శాతంలో అటి సాగుకర్యంలేని భూములు ఎక్కువ శాతంలో దాన్యం ఈయవలసి ఉంటుంది. ఎంతభూమి ఉన్నవారికి ఎన్ని గరిష్టపరిమితం ఎకరాలకి రేపిస్తారు మించి ఉండదు అదేవిధంగా ధాన్యం పరిమాణం చేసిన పెట్టనే ప్రభుత్వం నిర్ణయించిన గరిష్టపరిమితం ప్రకారం రైతులు దక్కు పట్టి చెబడతుంది. ప్రతి రైతు తన కిటుంబ అవసరాలకు గుర్తుకుని ఇతర ఖర్చులకు మిగతా ధాన్యంలో కొంతభాగం కోతలతర్వాత పెట్టనే ఎలాగూ అమ్ముకోవలసి అవసరం ఉంటుంది అటు ప్రభుత్వానికి లేక భూస్వాములకు ఆధారిత్రేసుకు ఇచ్చే వర్షాలు వల్ల దేశ ఆహార ధాన్యాల స్థితి మొత్తం పెరుగుతుంది కాని తమ-దిగైతులు ధాన్యాన్నిగు పంగా పంచిపెట్ట అవకాశాలుతగ్గుతాయి రాష్ట్రంలో కేంద్ర పేటకు అమ్మకానికి పెట్ట పంట కాలానికి మధ్య జరిగేవరకు ఉంటూన్న వి కాస్తా పం కగ్గుతుంది అమ్మేకు మనం విదేశాలనుండి ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకొనే అవసరం తొలగుతుంది

అత్యవసర పరిస్థితి దృష్ట్యా అవసరవాడకపు వస్తువులధరలు అదుపులో పంచడంకంటే ఎక్కువ ముఖ్యమైనదం వేరొకటిలేదు. ధరలను అదుపులో పెట్టే కార్యక్రమంలో ప్రధానమైన అంశం ధాన్యాల ధరలు అదుపులో పెట్టటం దీనికి ఇదివరకు ఎన్నిప్రయత్నాలు చేసినా ఎన్నిపథకాలుచేసినా వాటివల్ల హామీ ఫలితం మనకూడలేదు. వర్తకులు, వ్యాపారుల వ్యవహారంలేని ఇట్టి పరిజ్ఞానాన్ని ఆశించడం లాభంలేదని కూడ స్పష్టమయింది వారు తమంతట తామే ధరల అదుపుకు సహకరించాలి లేక నియంత్రణలు ప్రవేశపెట్టి వారిపై చట్టసమ్మతమయిన ఆంక్షలు విధించకోవాలి

వాణిజ్య సంఘ పథకం

ఈ సందర్భంలో ఆంధ్రరాష్ట్ర కేంద్ర వర్తక వాణిజ్యసంఘం వర్తకులు చేసిన ధరల ఉపసంఘం అవసర వస్తువులధరలు అదుపులో పెట్టడానికి వర్తకులు వ్యాపారస్తులు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా సహకరించడానికి సిద్ధంగా ఉన్నారని హామీ ఈయడమే కాకుండా దానికి ఒక సమగ్రపథకాన్ని తయారు చేయడం గమనించదగిఉంది

ఈ విధం ప్రధానంగా పోరాధాన్యాలు కంట్రోలు ధరలకు అమ్మవలసిన చక్కెర కిరోసిన్ మొదలయిన ఇతర వస్తువులు నిర్ణీతధరలకు విక్రయించడానికు అందజేయుటకు సిద్ధంగా ఉన్నట్లు తెలియపరిచారు. ఇతర అవసర వస్తువులను కూడ వరవమయిన ధరలు వారంతట వారే తమ వాటిని ఉత్పత్తి చేసే పరిశ్రమలవారో నిర్ణయించిన ధరలప్రకారం ప్రజలకు అందజేయుటకు కూడ అంగీకారం తెలిపియున్నారు ఈ లిస్టులో నిత్యావసర వస్తువులు మందులు, చంటిపిల్ల ఆహారదినుసులు మొదలయినవి కూడ చేర్చబడినవి

మొత్తంమీద యీపథకం అందరకూ లాభదాయకంగా నూ, ధరలను అదుపులో ఉంచేందుకు సహకారిగానూ ఉంటుందని ఆశించవచ్చు. చిల్లర వర్తకులు అందరు ఆ పథకాన్ని ఆచరణలో పెడుతున్నదీ లేదీ కనిపెట్టుటకు వివిధయదార్థుల ఇబ్బందులను తొలగించేందుకు ప్రతి మొహల్లాలోనూ పర్యవేక్షక కమిటీల ఏర్పాటుకు కూడ యీ పథకంలో వర్తాటు ఉంది అందువల్ల చిల్లర వర్తకులు, వ్యాపారస్తులు పెద్ద లాభాలకొరకు చీకటి వ్యాపారం మొదలయినవి చేయుటకు వెనుదీయవచ్చు. సహృదయంతో వారు ఈ పథకం ఆచరణకు పూనుకోవాలని ఆశించవచ్చు

రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి, వాణిజ్య సంఘం తయారుచేసిన పథకాన్ని పూనుకూలతతో పరిశీలించి దానిని ప్రభుత్వ పథకంగా రూపొందించి అమలుపరచడానికి పూనుకోవాలని ఆశిద్దాం.

త్వరలో రాష్ట్రంలో లక్ష, అంతకు మించిన జనాభాగల ప్రతి పట్టణంలోనూ చట్టబద్ధమయిన రేషనింగు విధానం ప్రవేశపెట్టుటకు ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రకటించబడింది. కేంద్ర ఆహార విధానానికి అనుగుణ్యంగా యీ నిర్ణయం తీసుకోబడుతోంది కాబట్టి మిగులురాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో ఈ విధానం అంత అవసరం కాకపోయినా రాష్ట్ర ప్రజా అమోదం పొందుతోంది రేషనింగు విధానం సమర్థంగా నిర్వహించడంలో పైన వివరించినట్లుగా వర్తక వ్యాపారస్తుల స్వచ్ఛంద సహకారం ఉన్నట్లయితే అన్ని విధాలా లాభకరంగా ఉంటుంది

వాగార్జునసాగర్

రాష్ట్రంలో ఎక్కువ ఆహార వ్యవసాయోత్పత్తికి ప్రత్యేక ప్రయత్నాలు జరగవలసిఉంది. దీనికై భారీ నిటి పథకాల ప్రాజెక్టు, వాగార్జునసాగర్ పథకం పూర్తిచేయడానికి అవసరమయిన సహాయం కేంద్రప్రభుత్వం చెంటనే అందజేయాలి అత్యవసర పరిస్థితిలోకూడా యీ విషయంలో జాప్యంచేయడం ప్రమాదకరమని కేంద్రప్రభుత్వం గ్రహించింది కేంద్రమంత్రి డా: కె. ఎల్. రావుగారు చెప్పినదానిని బట్టిఆశించవచ్చు. అభివృద్ధి దేశరక్షణతో సమన్వయించాలి అభివృద్ధి ప్రధానంగా కేంద్రప్రభుత్వానికి కాబట్టి దానికి అనుగుణ్యంగా కేంద్ర నిర్ణయం తీసుకుంటుంది అవకాశం సందేహంలేదు.

రామగుండం నూలు మిల్లుకు లైసెన్సు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 30

రామగుండంలో సహకార పద్ధతిపై నూలు మిల్లు స్థాపనకు కేంద్ర ప్రభుత్వం లైసెన్సు మంజూరు చేసింది

సహకార పద్ధతిపై రాష్ట్రంలో మొత్తం ఆరు నూలుమిల్లుల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది వరంగల్ రాజమండ్రి కరీంనగర్ జిల్లాలలో నెలకొల్పదలచిన మిల్లుకు లైసెన్సులను కేంద్రం ఇదివరకే మంజూరు చేసింది

రామగుండం మిల్లుకు అవసరమైన యంత్రాలను జపాన్ నుండి దిగుమతి చేసుకోవడానికి తగిన విధాలు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం చెక్ స్టీల్ కమిషనర్‌కు వ్రాసినట్లు తెలుస్తున్నది.

పాకిస్తాన్ నుండి శరణార్థులుగా వచ్చినవారిలో 1000 కుటుంబాలకు పునరావాస పథకంలో భాగంగా రామగుండంలో నూలుమిల్లును స్థాపిస్తారు.

ఎ. జి. ఆఫీసు తెలుగు నాటక సమితి సాంస్కృతికోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 30

నగరంలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నాటకపోటీలు రవీంద్ర భారతిలో ఐదు రోజులపాటు జరుగుతాయి.

అకౌంటెంట్ జనరల్ ఆఫీసు తెలుగు నాటకసమితి దసరా ఉత్సవాల సందర్భంగా నేడు రవీంద్ర భారతిలో సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేసిన పాంస్కృతిక కార్యక్రమంలో పై విషయం ప్రకటించింది.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరైనారు. నాటక సమితి అధ్యక్షుడు "భక్త మార్కండేయ" నాటకం ప్రదర్శించారు. అంతకుముందు కుమారి రాణి నృత్య ప్రదర్శనం జరిగింది

యుద్ధరంగంపై ఫొటోల ప్రదర్శన

హైదరాబాద్, సెప్టెంబర్ 30

హైదరాబాదులోని సహకార పారిశ్రామిక శాఖ సహకార కేంద్రంలో మహాత్మాగాంధీ ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గారల జీవితానికి శాశ్వతం యుద్ధరంగానికి సంబంధించిన ఫొటో ప్రదర్శనం ఏర్పాటయింది. రేపటినుండి 7వ తేదీవరకు అక్టోబరు 6వ తేదీ మినహాయించి ప్రతిదినం ఉదయం 8గంటలనుండి రాత్రి 8గంటల వరకు ఈ ప్రదర్శనం ప్రజల కొరకు తెరచిఉంటుంది ఈ ప్రదర్శనంలో మహాత్మాగాంధీజీ గురించిన పుస్తకాలు, ఆయన స్వయంగా రచించిన పుస్తకాలు కూడ ప్రదర్శించబడుతాయి. 1965 అక్టోబరు 2వ తేదీ సాయంత్రం 7 గంటలకు సహకారశాఖ ఆవరణలో సినిమా చిత్రాలు చూపబడగలవు

అంచనాల సంఘం సమావేశం

హైదరాబాద్ సెప్టెంబర్ 30

హైదరాబాద్‌లోని శాసన సభా భవనాల సమీప రూములో అక్టోబరు 12 నుండి 15వరకు అంచనా సంఘం సమావేశం యీరోజుంది కార్యక్రమంప్రకారం జరుగుతుంది

అక్టోబరు 12వ మధ్యాహ్నం 3గంటలకు వ్యవసాయశాఖ సహకారం మరియు పరిశ్రమలశాఖ ఆంధ్రప్రదేశ్ కాదిలోర్డు అక్టోబరు 13 న ఉదయం 10-30కు పశుసంవర్ధకమరియు పశుసంరక్షణ వైద్యమరియు ప్రజారోగ్యం అక్టోబరు 14వ ఉ 10 30 గంటలకు విద్యాశాఖ సాంఘిక విద్య యువజన అభివృద్ధి పబ్లిక్ లైబ్రరీలు విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయ వ్యవస్థ అక్టోబరు 15వ ఉ 10-30గంటకు లోకల్ ఫండ్ అకౌంట్స్ ఎక్జామినరు ఆడిట్ బాకాయలు పంచాయత్ రాజ్ శాఖకుసంబంధించిన లెక్కలు తదితర విషయాలు అక్టోబరు 16వ ఉ 10 30కు మరియు మధ్యాహ్న 3 గంటకు పంచాయత్ రాజ్ పరిపాలన మరియు సాధారణ సమితి.

యుద్ధరంగంపై ఫొటోల ప్రదర్శన

హైదరాబాద్, సెప్టెంబర్ 30

హైదరాబాదులోని సహకార పారిశ్రామిక శాఖ సహకార కేంద్రంలో మహాత్మాగాంధీ ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గారల జీవితానికి శాశ

ఇచ్చోగిల్ కాలువపై భారత పతాకచ్ఛాయలు

యుద్ధరంగాన్ని సందర్శించిన విలేఖరి ప్రత్యక్ష కథనం

లాహోరీ రంగం, సెప్టెంబర్ 30 (యు.ఎన్.ఐ)

లాహోర్ రంగంలో శత్రు ప్రాంతంలోకి ఎనిమిది, పదిమైళ్లు ముందుకు పోనిపోయిన మన రక్షణదళాలు ఇచ్చోగిల్ కాల్వకు అభిముఖంగా త్రివర్ణ పతాకాలను ప్రతిష్ఠించారు.

100 అడుగుల వెడల్పుతోవున్న ఈ కాల్వను లాహోర్ నగర రక్షణార్థం 1956-57లో నిర్మించారు.

సెప్టెంబరు 6 వ తేదీ మన దళాలు అమృత్‌సర్ బాఘ్ సరిహద్దుమండి కదలివచ్చినప్పుడు లాహోర్‌కు 6 మైళ్ళ దూరంలో మాత్రమే ఉన్నజాలో లోని జాటా ఫ్యాక్టరీవరకు వెళ్లిపోవడానికి ఈ ఇచ్చోగిల్ కాల్వనే అడ్డుకావలసింది.

పాకిస్తానీలు కాల్వకు పైన్నున్న వంతెనను కూలగొట్టారు. కూల్చిన వంతెన శిథిలాలు దూళాలనే ఆధారం చేసుకొని మన సైనికులు అత్యంత సాహసోపేతంగా 100 అడుగుల వెడల్పుగల ఈ కాల్వను దాటి వేసారు. మొదటిసారి పాధించిన ఇచ్చోగిల్ విజయం కాల్వాగట్టుమీద అయింది. శత్రువులు భారీ ఎత్తున మన సైనికులమీదికి టాంకులతో వచ్చిరాడ్డారు. మన దళాలు ఇచ్చోగిల్ కాల్వకు తూర్పు దిశకు ఉపసంహరించుకోవలసి వచ్చింది.

ఆ తరువాత సెప్టెంబరు 17 వరకు జరిగిన పోరాటం పాకిస్తాన్ ప్రాంతంలోని దయాల్ అనే ఒక గ్రామంవరకు పాక్ సైన్యాలు మన దళాలను వెనక్కు నెట్టగలిగాయి. శత్రువులు ఇచ్చోగిల్ కాల్వ ఆవలి ఒడ్డు మీద దూర ప్రాంతాల నుంచి కొత్త శతఘ్నులనుపయోగించారు.

ఇచ్చోగిల్ కాల్వ అంచునే ఉన్న డోగ్రాయి గ్రామాన్ని పట్టుకుంటే తప్ప ఆ ప్రాంతంలోని స్థావరాలను దక్కించుకోవడం అసాధ్యమని మన యుద్ధ తంత్రజ్ఞులు గ్రహించారు.

డోగ్రాయికి ఈశాన్యంవైపు ఒక మైలుదూరంలో మన్న లఖ్‌ఖాని స్థావరపరచుకోవాలని సెప్టెంబర్ 21 రాత్రి మన పటాలాలకి ఉత్తరువు వచ్చింది. మన పటాలం ఆగ్రామాల పైన దాడి జరిపింది. పాక్ సైనికులు ఇళ్ళలోనుంచి పోరాడారు. లఖ్‌ఖాని గ్రామమీదుగా ఉపసంహరణ జరిగింది.

ఆతరువాత డోగ్రాయిపైకి వెళ్లాయి. మనకు సైన్యాలు పాకిస్తానీలు ఊరి చుట్టూ రెండేసివందల గజాలదూరం కందకం తొవ్వుకు తమ్మి తయారు చేసి పెట్టారు.

అవైపా మామూలకందకాలువావు ఇటుక కాంక్రీటు సిమెంటుపాడి నిర్మించినవి పై కిచూడటానికి గుడిసెల్లా కన్పించడానికి కిప్పులు వేసారు. ప్రతి కందకంలో ముగురేసి సైనికులు ఫిరంగులతో ఉన్నారు. వేమ్మడిగా ఒక్కొక్క శతఘ్ని స్థావరాల్లో అంత మొత్తిలో వారు మన సైనికులు ఈ శతఘ్ని స్థావరాలను గెలవడానికి ధ్వంసం చేయడానికి మన జవాన్లు కొన్ని గజాల దూరంవరకు పాట్టలమీద ప్రాకుతూ పోవలసివచ్చింది శతఘ్నుల గుళ్ళవర్షం కింద పల్లేరుకాయల్లా వరిచి ఉన్న జాలులు పిటనన్నిటినీ అధిగమించి మన సైనికులు ముందుకు పోవలసి వచ్చింది డోగ్రాయిలోని పాక్ ప్రతిఘటన తీవ్రతను గమనించి మన పటాలాని మద్దతుగా టాంకు దళాన్ని తరలించవలసి వచ్చింది

మన టాంకుదళం డోగ్రాయికి కేరుకునే సరికి అక్కడ ఆరు రిజాయిల్ తోపు శతఘ్నులు కన్పించాయి. వరుసగా మన దళం జాటని మట్టుబెట్టింది. మన టాంకులు అంత ఉత్తమరకానికి చెందినవి కావు అయితేనేం మన జవాన్లగుండెలు గటిలో అన్నాడు జమేదార్ కిపన్ సింగ్. అందువల్ల ఆ బారికరం టాంకు శతోనే మన టాంకుదళం అత్యంత ఆధునికమైన పాకిస్తాని టాంకులను వదలకుండా దంచేసి ప్రద్దలుకొట్టింది. కొండంటి శెక్కు చెదరని స్థితిలో పడుకున్నది.

సెప్టెంబరు 22వాటికల్లా డోగ్రాయి నుండి శత్రువులమ్మాలపం పూర్తి అయింది భారత సేన ధ్వజస్తంభంనాటి త్రివర్ణ పతాకాన్ని ప్రతిష్ఠించింది

డోగ్రాయి చిన్న పల్లటూరుకాదు. 10 వేల జనాభాగల పంచన్ని గ్రామం లాహోర్ నుండి లోకల్ బస్సులు ఇక్కడికి వస్తూపోతూ ఉంటాయి. ప్రతి ఇంట్లో విద్యుచ్ఛక్తి ఉంది అనేక దుకాణాలలో పొయిన్లు అట్టే ఉండటం చూస్తే ప్రజలు ఇక్కడినుండి అదరాబాదరా వెళ్ళిపోయినట్టు తెలుస్తున్నది

